క్లుప్తంగా

సేంద్రియ సాగుపై అవగాహన


మాట్లాడుతున్న మౌనిక

కడెం: మండలంలోని ఉడుంపూర్ పంచాయతీలోని మిద్దెచింత గ్రామంలో గురువారం సేంద్రియ సాగుపై ఉద్యానశాఖ క్లస్టర్ అధికారి మౌనిక అవగాహన కల్పించారు. సేంద్రియ సాగుతో పెట్టుబడులు తగ్గి మంచి ఆదాయం వస్తుందని రైతులకు సూచించారు. కూరగాయలు సాగు చేసే గిరిజన రైతులకు విత్తనాలు, ఎరువులు అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి పుణ్యానాయక్ తదితరులు ఉన్నారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి

సారంగాపూర్: ఉత్తరప్రదేశ్‌లో భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ అజాద్‌పై తుపాకులతో దాడి చేసిన వారిని అక్కడి ప్రభుత్వం గుర్తించి వెంటనే శిక్షించాలని బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొంతం మురళీధర్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి శ్రావణ్, ఉపాధ్యక్షుడు నరేశ్, ఉపసర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు ముత్యం, సుచిత్, కల్యాణ్, దిలీప్, నాగపూర్ ఉపసర్పంచ్ శంకర్, రమేశ్, రాకేశ్ ఉన్నారు.

శ్రీ వేణుగోపాల ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యవర్గం


నారాయణను సన్మానిస్తున్న సభ్యులు

లక్ష్మణచాంద:మండల కేంద్రంలో గురువారం శ్రీ వేణుగోపాల ఎడ్యుకేషనల్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కొట్టురి నారాయణ, ఉపాధ్యక్షుడిగా ఈటెల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గరిపెల్లి రవికిరణ్, కార్యవర్గ సభ్యులుగా అట్ల రాంరెడ్డి, వెంకట్రాంరెడ్డి, బిట్లింగ్ నారాయణ, సురకంటి ముత్యంరెడ్డి, లింబన్న, చెవ్వన చైన శంకర్, కానుగంటి శంకర్, బిర్కుల దేవన్నను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్యవర్గాన్ని సన్మానించారు. ఆడిట్ కమిటీ సభ్యులు శంకర్, లక్ష్మీనారాయణ, రవి, ప్రిన్సిపాల్ భోజన్న తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి ఐకేరెడ్డి

సారంగాపూర్: మండలంలోని కంకెట గ్రామ ఎంపీటీసీ లక్ష్మణ్ గురువారం బీజేపీకి రాజీనామా చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నివాసంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ మేరకు ఆయనకు మంత్రి, బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జి అల్లోల మురళీధర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, అడెల్లి ఆలయ రెనోవేషన్ కమిటీ చైర్మన్ చందు, పార్టీ మండల కన్వీనర్ మాధవరావు, మాణిక్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నివాస్‌రెడ్డి తదితరులున్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్: బీజేపీ నాయకుడు సంద రాకేశ్‌తోపాటు పలువురు గురువారం బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ మేరకు బీఆర్‌ఎస్ నియోజకవర్గ నాయకుడు భూక్యా జాన్సన్ నాయక్, కడెం జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాజేశ్వర్‌గౌడ్, స్టిఫెన్, దివాకర్, ప్రసాద్, లచ్చన్న, రమేశ్, వంశీ, దయాకర్, రాము తదితరులున్నారు.

పెద్దమ్మతల్లి దీక్ష స్వీకరణ


ఆలయం వద్ద దీక్షాపరులు

లోకేశ్వరం: మండల కేంద్రంలో గురువారం పలువురు పెద్దమ్మతల్లి దీక్ష స్వీకరించారు. స్వాములు తొమ్మిది రోజులపాటు నియమనిష్టలతో ఉపవాసం,పూజలు నిర్వహిస్తారు. అనంతరం శివాలయంలో పూజలు చేశారు.

రోడ్డుపై చెట్టు తొలగింపు

మామడ: సీఎం కేసీఆర్ ఆసిఫాబాద్ జిల్లా పర్యటన నేపథ్యంలో గురువారం మామడ పోలీసులు బందోబస్తుకు వెళ్తుండగా కడెం మండలంలోని ఉడుంపూర్ సమీపంలో గాలివానకు రోడ్డుపై చెట్టు పడి రాకపోకలకు ఇబ్బంది అవుతుంది. గమనించిన మామడ పోలీసులు దేవిచంద్, గంగాధర్, భూమన్న చెట్లకొమ్మలను తొలగించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చేశారు.


కుంటాల: ఓలాలో ఈద్గా వద్ద ముస్లింలు


లోకేశ్వరం: రాజూరలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


పెంబిలో..

భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు


పండుగ విశిష్టత చెబుతున్న మతపెద్ద


నిర్మల్‌లో ఆత్మీయ ఆలింగనం


కుభీర్: పార్డి(బి)లో ముస్లింల ఆలింగనం


నిర్మల్‌లో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


కడెంలో శుభాకాంక్షలు చెబుతున్న నేతలు


తానూరు: కోలూరులో ముస్లింలు


ముస్లింలతో లక్ష్మణచాంద జెడ్పీటీసీ రాజేశ్వర్

భైంసాటౌన్/సారంగపూర్/కడెం/తానూరు/లక్ష్మణచాంద/లోకేశ్వరం/కుభీర్/ఖానాపూర్/పెంబి: జిల్లావ్యాప్తంగా గురువారం ముస్లింలు బక్రీద్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలు, పట్టణాల్లోని ఈద్గాలు, మసీదుల వద్దకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈద్గాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతులు కల్పించారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. మతపెద్దలు పండుగ విశిష్టత వివరించారు. త్యాగానికి, భక్తికి ప్రతీక బక్రీద్ అని పేర్కొన్నారు. వాహనాల పార్కింగ్, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పోలీసులు ఏర్పాట్లు చేశారు. రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు చెప్పారు.

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	90
వంకాయ	40
బెండకాయ	60
పచ్చిమిర్చి	100
కాకరకాయ	70
బీరకాయ	60
క్యారెట్	120
గోరుచిక్కుడు	50
కొత్తిమీర	120
అల్లం	200
ఎల్లిగడ్డ	140
ఉల్లిగడ్డ	30
ఆలుగడ్డ	20

- నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : స్పై
నారాయణ : ఆదిపురుష్

ఫుట్‌పాత్ పనులు పరిశీలన

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌చౌక్ నుంచి గాజులపేట్ చౌరస్తా వరకు రూ.రెండు కోట్లతో చే పడుతున్న ఫుట్‌పాత్ నిర్మాణ పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పరిశీలించారు. వారి వెంట ఏఈ హరిభువన్, కాంట్రాక్టర్, పలు వురు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

ఆలయాల్లో తొలిఏకాదశి పూజలు


కుంటాల: ఓలా విఠలేశ్వరస్వామి ఆలయంలో..


లోకేశ్వరం: భాగాపూర్‌లో భక్తుల పూజలు


ఖానాపూర్‌లో వ్రతం చేస్తున్న మహిళలు

కుంటాల: ఆషాఢ తొలి ఏకాదశి పండుగ నేపథ్యంలో గురువారం ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కుంటాల మండలంలోని ఓలాలో రుక్మాబాయి– విఠలేశ్వరస్వామి ఆలయంతోపాటు కుంటాల ఉమామహేశ్వర ఆలయం, కృష్ణ దేవాలయంలో పూజలు నిర్వహించారు. మహిళలు కుంకుమార్చనలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు గండె రాజ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, శివకుమార్, రాజేందర్, కృష్ణారావు, వేదపండితులు భగవాన్ జోషి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని అన్ని గ్రామాల్లో తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో పూజలు చేశారు.

లోకేశ్వరం: మండలంలోని శివాలయంతోపాటు భాగాపూర్ గ్రామంలోని లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. పంచోపనిషత్తులతో పూజించి పంచామృతాలతో అభిషేకం చేశారు.

ఖానాపూర్: ఏకాదశి పండుగ నేపథ్యంలో ఖానాపూర్‌లో ఆర్యవైశ్య సంఘంతో పాటు మహిళా సంఘం ఆధ్వర్యంలో సామూహిక వ్రతాలు నిర్వహించారు. తమ సౌభాగ్యం కోసం నిర్వహించే వ్రతంలో సంఘ సభ్యులు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు జితేందర్, మహిళా సంఘం అధ్యక్షురాలు గోలి మాధవి, సభ్యులు గీతారాణి, వాసవి, సరిత, రాధిక, నీలిమా, మానస, శ్వేత, స్రవంతి తదితరులున్నారు.


సోన్ మండలం న్యూవెల్మల్‌లో..

సోన్: మండలంలోని న్యూవెల్మల్‌లో శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆచార్య వెంకట రామకృష్ణ స్వామివారికి అభిషేకం, అర్చనలు చేశారు. వీడీసీ సభ్యులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

పంటల మార్పిడితో లాభాలు


లక్ష్మణచాందలో సాగవుతున్న కూరగాయలు

లక్ష్మణచాంద: చాలా మంది రైతులు మూసధోరణిలో ఏళ్లుగా ఒకే రకం పంట సాగు చేస్తూ.. సరైన దిగుబడి రాక ఆర్థికంగా నష్టపోతుంటారు. కానీ రైతులు ఏటా పంట మార్పిడి చేసుకుంటే నష్టపోకుండా మంచి లాభాలు సంపాదిస్తారని లక్ష్మణచాంద మండల వ్యవసాయాధికారి(ఏవో) ఎం.ప్రవీణ్‌కుమార్ అన్నారు. నేల సారం కాపాడుకోవడానికి తప్పనిసరిగా పంట మార్పిడి చేసుకోవాలన్నారు. ఈమేరకు ఆయన రైతులకు పలు సూచనలు చేశారు.

ప్రయోజనాలు..

- పంట మార్పిడితో భూమిలో నీటి నిల్వ సామర్థ్యం పెరిగి భూసారం వృద్ధి చెందుతుంది.
- చీడపీడలు, తెగుళ్ల బెడద తగ్గి.. భూమికి పోషకాలు అంది దిగుబడులు పెరుగుతాయి.
- నేల భౌతిక స్వరూపం మారి పురుగు మందుల ఖర్చులు తగ్గుతాయి.
- శిలీంధ్రాలతో వచ్చే తెగుళ్లను అరికట్టవచ్చు
- కీటకాల గుడ్లు వృద్ధి చెందకుండా చూసుకోవచ్చు.
- పంట ఉత్పత్తుల్లో నాణ్యత పెరిగి గిట్టుబాటు పొందే వీలుంటుంది.
- భూమిలో వానపాముల అభివృద్ధి పెరిగి సారగా మారుతుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- పంట మార్పిడిలో నేల ఉపరితలం పూర్తిగా కప్పి వేసే పంటలు వేసుకోవాలి.
- శనగ, మినుములు, పెసర్లు, బొబ్బర్లు, ఉలవలు వంటి భూమిని పూర్తిగా కప్పివేసి ఉండే పంటలు వేయాలి. దీంతో కలుపు మొక్కలు పెరగకుండా నివారించవచ్చు.
- లెగ్యూమ్ జాతి పంటలు వేయడం వల్ల రైజోబియం బ్యాక్టీరియా వేరుబుడిపెలు ఏర్పడుతాయి. ఇవి వాతావరణంలోని అణు నత్రజనిని స్థాపన చేసి నేలను సారవంతం చేస్తాయి.

సాయిచంద్ మరణం తీరని లోటు


సారంగపూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు


ఖానాపూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

సారంగపూర్: రాష్ట్ర గిడ్డంగులశాఖ చైర్మన్ సాయిచంద్ అకాల మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని పలువురు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సాయిచంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి శ్రావణ్, ఉపాధ్యక్షుడు నరేశ్, ముత్యం, సుచిత్ కల్యాణ్, దిలీప్, నాగపూర్ ఉపసర్పంచ్ శంకర్, ప్రభాస్ తదితరులు ఉన్నారు.

కుంటాల: మండలంలోని కుంటాల, కల్లూరులో సాయిచంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మగ్గిడి దిగంబర్, బీఆర్‌ఎస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ పెంటవార్ దశరథ్, వెంకట్, దత్తు పటేల్, సంపత్, శ్యాం, సాయినాథ్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: తెలంగాణ సమాజం గొప్ప గాయకుడు, కళాకారుడిని కోల్పోయిందని బీఆర్‌ఎస్ నాయకులు భూక్యా జాన్సన్‌నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని గాంధీనగర్ సమీపంలో తన క్యాంపు కార్యాలయంలో సాయిచంద్ చిత్రపటానికి బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి నివాళులర్పించారు. కడెం జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్వర్‌గౌడ్, శ్రావణ్, సంతోశ్, స్టిఫెన్, దివాకర్, వంశీ, రమేశ్, అజయ్, లక్ష్మణ్, నర్సయ్య తదితరులున్నారు.

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని సంగీత అకాడమీలో పాటే నా ప్రాణం కళాకారులు కొవ్వొత్తులతో సాయిచంద్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాకారులు చేనిగారపు నాగరాజ్, నాంపల్లి రాజ్‌కుమార్ వర్మ, శ్రీకాంత్, సల్మాన్, రంజిత్, తిరుపతిగౌడ్, డాక్టర్ కిరణ్ తదితరులు ఉన్నారు.

'ప్రత్యేక రాష్ట్రంలోనే అభివృద్ధి'


జుమ్డా తండాలో భూమి పూజ చేసి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

కుభీర్: ప్రత్యేక రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధి జరుగుతుందని ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జుమ్డా, పల్సి, పల్సితండా, గొడ్సర గ్రామాల్లో ఆలయాలు, కల్యాణ మండపాల నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. జుమ్డా తండాలో జగదాంబ మందిరం నిర్మాణానికి రూ.12లక్షలు, పల్సిలో కల్యాణ మండపం నిర్మాణానికి రూ.40లక్షలు మంజూరయ్యాయి. పల్సి తండాలో జగదాంబ, సేవాలాల్ మందిర నిర్మాణానికి రూ.50లక్షలు, గొడ్సరలోని మహాదేవ్ మందిరం నిర్మాణానికి రూ.30లక్షలు మంజూరయ్యాయి. ఈమేరకు ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే భూమిపూజ చేసి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. సర్పంచులు అర్చన, కవిత, తిత్రిబాయి, శ్రావణ్, ఎంపీటీసీలు రమేశ్, రాజమణి, మాజీ జెడ్పీటీసీ శంకర్, బీఆర్‌ఎస్ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, మండలాధ్యక్షులు అనిల్, పాండు, శంకర్, హన్మాండ్లు, రాజేశ్, మాజీ సర్పంచ్ సాయినాథ్ తదితరులు ఉన్నారు.

'వచ్చే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలి'


నిర్మల్‌లో పథకాలు వివరిస్తున్న మహేశ్వర్ రెడ్డి

నిర్మల్‌చైన్‌గేట్: తెలంగాణలో కుటుంబపాలనను అంతం చేసేందుకు వచ్చే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్, నాయుడువాడ, రామ్‌రామ్‌భాగ్, గాంధీచౌక్, కబుతర్ కమాన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రధాని నరేంద్ర మోదీ తొమ్మిదేళ్లలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేరవేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్: బీజేపీతోనే అవినీతిరహిత పాలన సాధ్యమవుతుందని ఆ పార్టీ నియోజకవర్గ నాయకురాలు, పెంబి జెడ్పీటీసీ జానుబాయి అన్నారు. గురువారం పట్టణంలోని పద్మావతినగర్ కాలనీలోని 230 బూత్ పరిధిలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పాలనను ప్రజలకు వివరించారు. నాయకులు గర్క శేఖర్, సుధాకర్, పుప్పాల ఉపేందర్, మేకల వెంకటేశ్, భూమేశ్, సురేశ్, రాజు, వంశీ, రాకేశ్, ప్రవీణ్, సాయి, విష్ణు, రాజేశ్ తదితరులున్నారు.

లోకేశ్వరం: మండలంలోని మన్మద్ గ్రామంలో గురువారం పల్లెపల్లెకు బీజేపీ గడపగడపకూ మోహన్‌రావుపటేల్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా భోస్లేమోహన్‌రావు పటేల్ మాట్లాడుతూ ఈసారి ఎన్నికలలో బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు సుభాశ్‌పటేల్, నరహరి, నారాయణ్, సుమన్‌కుమార్ ఉన్నారు.

విట్టాపూర్‌లో..

కుంటాల: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని శక్తి కేంద్ర ఇన్‌చార్జి సాయి సూర్యవంశీ పేర్కొన్నారు. మండలంలోని విట్టాపూర్ గ్రామంలో గురువారం మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చిన్నారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాబా ఆలయానికి రూ.51 వేల విరాళం


రాజగోపాల్‌ను సన్మానిస్తున్న జగన్మోహన్‌రెడ్డి

నిర్మల్‌టౌన్: పట్టణ శివారులోని గండి రామన్న క్షేత్రంలోని సాయిబాబా ఆలయ అభివృద్ధి కోసం స్థానిక వ్యాపారి మంత్రి రాజగోపాల్ రూ.51 వేల విరాళం అందజేశారు. గురువారం ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఆయన ఆలయ సింగిల్ ట్రస్ట్ చైర్మన్ లక్కడి జగన్మోహన్‌రెడ్డికి చెక్కు అందజేశారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రాజగోపాల్‌ను సత్కరించారు. మరో వ్యాపారి ముత్యం సంతోష్ గుప్తా అందించిన రూ.11 వేల విరాళంతో గురుపౌర్ణమి వేడుకలకు బాబా వస్త్రాలంకరణకు షిరిడీ నుంచి పట్టు వస్త్రాలు తెప్పిస్తామని చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సాయి భక్తులు సోమేశ్, నందు, శ్రీధర్, మూర్తి మాస్టర్, మనోహర్, తిరుపతి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన నాయకులు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన నిర్మల్ మున్నూరు కాపు మిత్రమండలి సభ్యులు గురువారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఇందులో మున్నూరు కాపు మిత్రమండలి అధ్యక్షుడు పుప్పల రమేశ్, ప్రధాన కార్యదర్శి కొబ్బయి శంకర్, ఉపాధ్యక్షుడు సమందర్పల్లి రాజు, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, రాజేందర్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని శ్రీనగర్‌కాలనీ శివ మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు గురువారం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని తన క్యాంప్ కార్యాలయంలో కలిసి సన్మానించారు. ఇందులో సంఘం అధ్యక్షుడు భానుచందర్, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, గౌరవ అధ్యక్షుడు భూమన్న, కోశాధికారి తిరుపతి, ఉపాధ్యక్షుడు నరహరి, సాయిప్రసాద్, సత్తన్న ఉన్నారు.

పూజలు

కుంటాల: మండలంలోని కల్లూరు సాయిబాబా ఆలయంలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. బాబాకు మంగళస్నానం, అభిషేకం, గోపూజ, హారతి కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.